తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం
20 ఏప్రిల్ 2024
పేజీలు : 08



# భగ భగ మండుతున్న భానుడు

- ◈భారీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు..
- ◈వేడి గాలులతో పెరిగిన ఎండ తీవ్రత
- ◈ఆరు జిల్లాలో 44.2 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రత..
- ◈సాయంత్రం ఏడైనా తగ్గని వేడి
- ◈ పిల్లలు, వృద్దులు, గర్భిణీలు బాలింతలు జాగ్రత్తలు పాటించాలి..

## పెరుగుతున్న ఉష్ణోగ్రతలు..








**మణుగూరు, ఏప్రిల్ 19 జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు ఎండలు మండిపోతున్నాయి. గొంతులు ఎండుతున్నాయి. రోహిణి కార్తె రాకముందే బండలు పగిలే ఎండలు కొడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఆరు జిల్లాల్లో 45 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శని వారం ఆదివారం సూర్యతాపం మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వడగాడ్పులు వీస్తాయంటూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. వృద్ధులు, చిన్నారులు, రోగులు జాగ్రత్తగా ఉండాలని విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు గురువారం వడదెబ్బకు గురై రాష్ట్రంలో ఐదుగురు మృత్యువాత పడ్డట్లు సమాచారం. ముఖ్యంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదు" అని వైద్యులు చెబుతున్నారు.ఎక్కువ ఎండలు ఉన్నప్పుడు రక్షణ లేకుండా బయట తిరిగితే వడదెబ్బ బారిన పడే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ ఎండలో తిరిగి వడదెబ్బ తగిలితే శరీరంలో నియంత్రణ వ్యవస్థ దెబ్బ తింటుందని, దాని వల్ల శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరిగి, శ్వాస తీసుకోవడం లో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంద ొన్నారు. అది కొన్నిసార్లు ప్రాణాపాయం గా మారే ప్రమాదం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నపిల్లలు ముఖ్యంగా ఐదేళ్ల లోపు వయసున్న పిల్లలు, 60 ఏళ్ల పైబడిన వారు, గర్భిణులు ఎండకాలంలో వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఎక్కువని ఉంటాయన్నారు. వీలైతే బయటకు వెళ్లకుండా ఉంటే మంచిదని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు.

మిగతా 2లో..



## కేంద్ర రక్షణ శాఖామంత్రి హెలికాప్టర్ ను తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం

ఖమ్మంటౌన్, ఏప్రిల్19(జనంసాక్షి)
లోకసభ ఎన్నికల ప్రచార నిమిత్తం ఖమ్మం జిల్లాకు వచ్చిన కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రయాణించిన హెలికాప్టర్ ను ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ నేతృత్వంలో తనిఖీలు చేసింది. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ వున్నారు.లోకసభ ఎన్నికల ప్రచార నిమిత్తం ఖమ్మం జిల్లాకు వచ్చిన కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రయాణించిన హెలికాప్టర్ ను ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ నేతృత్వంలో తనిఖీలు చేసింది. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ వున్నారు.



## ఇంజనీరింగ్ లోపాలను సవరించాలి

**సర్వీస్ రోడ్లు పూర్తి చేయాలి**
**జంక్షన్ గ్రామాల వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి**
**అండర్ పాస్ లు ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలి**
**- సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణలో భాగంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పీ రాహుల్ హెగ్డే జాతీయ రహదారుల

మిగతా 7లో..

## బిజెపి బిఆర్ఎస్ రెండు ఒకటే:వేముల వీరేశం

**చామల గెలుపే ప్రతి ఒక్కరి లక్ష్యం**
**క్యాడర్ లేని బిజెపి గూర్చి మాటలనవసరం**
**కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఎమ్మెల్యే**

చిట్యాల ఏప్రిల్ 19(జనం సాక్షి):
భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని బిజెపికి క్యాడర్ లేదు, బిఆర్ఎస్ కి లీడర్లు లేరని ఎద్దేవా చేశారు.క్యాడర్ లేని బిజెపి పార్టీ గూర్చి మాట్లాడుకోవడం అనవసరమని, బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి నరుడు నారాయణుడు అన్నట్లు ఉంది.బిజెపి ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తూ రాష్ట్రాలలో ఉన్న నదులపై అజమాయిషీ చేస్తూ రైతులను అరిగోసలు పెడుతుందని అన్నారు. దేవుని పేరుతో రాజకీయం చేసే దుస్థితి బిజెపికి వచ్చిందని విమర్శించారు. ఓటు బ్యాంక్ ఉండి పార్టీ కోసం

మిగతా 7లో..



# ఘనంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు పుల్లూరి సతీష్ జన్మదిన వేడుకలు..

## రోగులకు పాలు, పండ్లు పంపిణీ..



ఇల్లందు ఏప్రిల్ 19 (జనం సాక్షి):
భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ, యువజన సంఘం, మహిళా సంఘం అధ్యక్షులు, వాసవి క్లబ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వాసవి క్లబ్ అధ్యక్షుడి పుల్లూరి సతీష్ కుమార్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం వారి మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల నందు పుల్లూరి సతీష్ ,డాక్టర్ రామ్ నివాస్ మరియు వారి మిత్రబృందం చేతుల మీదుగా 30 మంది రోగులకు పాలు, పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్ మరియు ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడు కిరాణా సరుకులను కూడా ఉచితంగా అందించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ మాట్లాడుతూ సతీష్ కుమార్ మీరు మరిన్ని పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అంతేకాకుండా మీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, కండె రమేష్, యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్, ఆర్యవైశ్య సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర, ఓరుగంటి పవన్, సాత్విక్, గౌరిశెట్టి పురుషోత్తం, చందా నాని, రామిడి శంకర్ తాటిపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి

# కవిత గెలుపు ఖాయం..

## పివి కృష్ణారావు, ఎస్కే నభి వెల్లడి..





ఇల్లందు ఏప్రిల్ 19 (జనంసాక్షి):
భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ ఎవరు చేయని అభివృద్ధి కార్యక్రమాలను ఉద్యమ నేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెట్టించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అని పివి కృష్ణారావు, ఎస్ కే నబీలు కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విశ్లేషకులకు అందని విధంగా 1800 కోట్ల రూపాయల నియోజకవర్గ అభివృద్ధికి తీసుకొచ్చి అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీకే దక్కిందన్నారు.ఇల్లందు చరిత్రలో ఎప్పటికీ ప్రజలు గుర్తుంచుకునే విధంగా ఇల్లందు బస్ డిపో, వంద పడకల ప్రభుత్వ వైద్యశాల 37న్నర కోట్ల రూపాయలతో శాంక్షన్ చేయించడం జరిగింది. కరెంట్ ఆఫీస్ సెంటర్ నుండి లలితాపురం వరకు 10 కోట్ల రూపాయలతో సెంట్రల్ లైటింగ్ రోడ్డు డైవర్షన్ పనులకు సాంక్షన్ చేయించడం జరిగింది. అలాగే ఐటిఐ ని కూడా శాంక్షన్ చేయించడం జరిగింది. ఇకపోతే ఇల్లందు ప్రాంతానికి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల అందించిన ఘనత బి ఆర్ఎస్ పార్టీకి దక్కింది. పంట పొలాలకు నీరు అందే విధంగా మిషన్ భగీరథ ద్వారా పూ డికలు తీయించి చెరువులు కళకళలాడే విధంగా చేయడం జరిగింది. పట్టణంలో సెంటర్ లైటింగ్ మరియు డివైడర్స్ కరెంట్ ఆఫీస్ సెంటర్ నుండి జి ఎం కార్యాలయం వెళ్లే దారి మూలమలుపు వరకు అద్భుతం గా ఏర్పాటు చేయడం జరిగింది. బుగ్గ వాగు పక్షాళన, మెయిన్ రోడ్ నందు సైడ్ డ్రైనేజీలు, వార్డులలో గల్లీ గల్లీ కి సిమెంట్ రోడ్లు, ఇంటింటికి భగీరథ నీళ్లు, 24 గంటల కరెంటు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, కెసిఆర్ కిట్టు, అలాగే రైతులకు అవసరమైన 24 గంటల ఉచిత కరెంటు, రైతు బీమా, రైతు బంధు, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, రైతులకు లక్ష రూపాయల లోన్ మాఫీ, అలాగే దళిత కులాల వారికి దళిత బంధు పది లక్షల రూపాయలు, బీసీ కులాల వారికి లక్ష రూపాయలు వ్యాపార నిమిత్తం బీసీ బందు, మైనార్టీ వారికి వ్యాపార నిమిత్తం లక్ష రూపాయల మైనార్టీ బందు, చిరు వ్యాపారులకు కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే కూరగాయల వ్యాపారస్తులకు పర్మినెంట్ బిల్డింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. జెకె కాలనీలో గ్రంథాలయ ఏర్పాటు మరియు సిఆర్ క్లబ్ పక్కన మినీ స్టేడియం ఏర్పాటు చేయడం జరిగింది . అంబేద్కర్ భవన్, బంజారా భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఎప్పటి కప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ బి ఆర్ఎస్ పార్టీ ముందంజలో ఉంది. అనివార్య కారణాల వలన కాంగ్రెస్ వారు చెప్పిన కల్లబొల్లి కబుర్లను నమ్మి కాంగ్రెస్ కు పట్టం కట్టడం జరిగింది. బి ఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గస్థాయిలో గడపగడపకు తీసుకువెళ్లి ప్రచారం నిర్వహించినట్లయితే రేపు జరగబోవు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి కవితమ్మ అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నాం. అభివృద్ధి కవితమ్మను గెలిపిస్తాదని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలోపీ. వీ.కృష్ణారావుఉపాధ్యక్షులు ఎస్ కే. అబ్దుల్ నబీఉపాధ్యక్షులు,కుమారి భవానికార్యదర్శి, బి ఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# భగ భగ మండుతున్న భానుడు

## పెరుగుతున్న ఉష్ణోగ్రతలు..

**ఎవరికి ముప్పు:**
పిల్లలు, శిశువులు, వృద్ధులు, గర్భిణీలు బాలింతలు.
ఎక్కువగా శరీరక శ్రమ చేసే కూలీలు,
క్రీడాకారులు, అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు.
వ్యాయమాలు ఎక్కువగా చేసేవారు.
గుండె ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడేవారు
అతిగా మద్యం తీసుకునేవారు.
బిపి డిప్రెషన్ కు మందులు వాడేవారు.

**వడదెబ్బ లక్షణాలు:**
శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, తలనొప్పి రావడం
వాంతులు, నీరసం, శరీరం పొడిబారటం లాంటివి జరుగుతాయి.
కండరాల్లో తిమ్మిరి, శరీరంలో వాపు, అధికంగా చెమటలు పడతాయి
అధిక దాహం అధిక హృదయ స్పందనలు
ముదురు రంగులో మూత్రం







**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి:**
ఓఆర్ఎస్ కొబ్బరి నీళ్లు ఉప్పు కలిపిన నిమ్మరసం తీసుకోవాలి. శరీరంలో కోల్పోయిన లవణాలను తిరిగి వస్తాయి.
దోసకాయ, పుచ్చకాయ, కర్బూజా, దానిమ్మ, బత్తాయి లాంటి పండ్లు తీసుకోవాలి.
ముదురు రంగు దుస్తులు కాకుండా లేత రంగు తేలికపాటి దుస్తులు ధరించాలి.
ఆల్కహాలు శరీరంలో నీటి శాతాన్ని తగ్గిస్తాయి. వీలైనంత దూరంగా ఉండటం మంచిది.
వ్యాయామం చేసేవారు ఉదయం ఏడు గంటల లోపే ముగించుకోవాలి

**డా..సునీల్ కుమార్ సూపరిండెంట్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి - మణుగూరు**

# దాతృత్వం చాటుకున్న.. ఆర్ కే

చర్ల , ఏప్రిల్ 19 (జనం సాక్షి )
చర్ల వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయానికి చర్లకు చెందిన ఆర్కె సీడ్స్ యజమాని దేవభక్తుని. రామకృష్ణ గారు రెండు కూలర్లను అందచేసారు. వేసవి తీవ్రత కారణంగా కొమరంభీం విద్యార్ధి నిలయం చిన్నారులు ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారి నాన్నగారి వర్ధంతి సందర్భంగా 2 కూలర్లు, విద్యార్ధులకు స్వీట్స్, అరటి పండ్లు నిలయానికి అందజేసియున్నారు. ఆర్ కే సోదరి రాదిక విద్యార్ధి నిలయంలో జరిగిన కార్యక్రమం లో బాద్యులకు కూలర్లను అందచేసారు. గత ఆదివారం తన తండ్రి జ్ఞాపకార్ధం చర్ల గ్రంథాలయం కు కూలర్లు, అన్నదానం చేసిన ఆర్ కే మరోమారు తన దాతృత్వం చాటుకొని విద్యార్థులకు కూలర్ లను అందచేయడం పట్ల వనవాసీ కళ్యాణ పరిషత్ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో వనవాసీ ప్రాంతీయ సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, కోరం సూర్యనారాయణ, జవ్వాది మురళీకృష్ణ, గొంది శోభన్, గోగికార్ రామలక్ష్మణ్, సుతార్ రుషికుమార్, నాగరాజు పాల్గొన్నారు.



# మంత్రి తుమ్మలపై దాడి ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



ఆళ్లపల్లి ఏప్రిల్ 19 (జనం సాక్షి)
ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి ప్రదాత, ఉమ్మడి ఖమ్మం జిల్లా పెద్దదిక్కు, రైతుల పక్షపాతి, రాష్ట్ర ప్రజల ఆరాధ్యుడైన తుమ్మలపై దాడి కుట్ర చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ,స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకులు పాయం రామనర్సయ్య, మొహమ్మద్ అతహార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కొంత మంది అరాచకులు తమ యొక్క అరాచకాన్ని ప్రదర్శించి భయోత్పాతాన్ని సృష్టించి అధికారాన్ని చేజిక్కించుకోవాలనుకోవడం కల అని ఎద్దేవా చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ముఖ్యంగా ఏజెన్సీ మండలాల ప్రజలకు అభివృద్ధి ప్రదాతను ఎలా కాపాడుకోవాలో తెలుసన్నారు. ఒకప్పుడు 1984 నుండి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుంటే ఆనాటి నక్సలైట్ పార్టీలు, కమ్యూనిస్టులే తుమ్మలకు బ్రహ్మరథం పట్టారని చెప్పారు. ఇవ్వాల కొంతమంది అరాచకులు చేసే అరాచకాలకు భయపడేది లేదని తెలిపారు. మంత్రి తుమ్మలపై మీరు ఎన్నిసార్లు రెక్కీలు చేసిన ఆయన వెంటే ప్రజలు వెన్నంటి ఉంటారని చెప్పారు. మా సహనానికి కూడా ఒక హద్దు ఉంటుందని, తుమ్మల ఒకసారి కన్నెర్ర చేస్తే ఉమ్మడి జిల్లా ప్రజలు విజృంభిస్తే ఎలా ఉంటుందో రుచి చూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ, తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన మంత్రిని మీరు నిలువరించలేరని అన్నారు. మీ కుట్రలు కుతంత్రాలు ఆపి అభివృద్ధికి తోడ్పడాలని, తుమ్మలతో కలిసి రావాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర వెంకన్న, సిరినోముల శ్రీనివాసరావు, తాళ్లపల్లి వెంకన్న, బూరుగడ్డ నాగేష్, తులం ముత్తిలింగం, కరకపల్లి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా మేకల జగన్ రెడ్డి నియామకం

మర్రిగూడ, ఏప్రిల్ 19, జనంసాక్షి:
నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా మర్రిగూడ మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన మేకల జగన్ రెడ్డిని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ నియమించడం జరిగింది, నియామక పత్రాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు, కాంగ్రెస్ పార్టీకి గత 20 సంవత్సరాలుగా సుదీర్ఘంగా సేవలు అందించిన మేకల జగన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా మంచి పేరు సంపాదించు కున్న మేకల జగన్ రెడ్డి, కరోనా సమయంలో కూడా తమ్మడపల్లి గ్రామంలో పేద ప్రజలకు నిత్యవసర సరుకులతో పాటు, హాస్పిటల్ ఖర్చులకు తన వంతుగా సహాయంగా అందించారు, పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆదుకోవడంలో ముందుంటారు, పేద ప్రజల అవసరాలను గుర్తించి పెండ్లిలకు, హాస్పిటల్, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో ముందుంటారు మేకల జగన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, తమ్మడపల్లి మాజీ సర్పంచులు ఈద గోని కృష్ణయ్య, నస్పూరి జగన్మోహన్ రెడ్డి, భీమనపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ రెడ్డి , ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



## శాంతి కళ్యాణానికి శ్రీరామనామ లిఖిత అక్షింతలు బహూకరణ



నేరేడుచర్ల (జనంసాక్షి):
నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయ ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా ఈనెల 21న నిర్వహించే శాంతి కళ్యాణ మహోత్సవానికి శ్రీరామ నామ లిఖిత అక్షింతలను శుక్రవారం స్థానిక ప్రముఖ వ్యాపారి పాల్వాయి రమేష్ దంపతులు ఆలయ కమిటీకి అందజేశారు. హైదరాబాద్ పట్టణానికి చెందిన శ్రీరామ భక్తురాలు చలువాది మల్లి విష్ణు వందన భగవంతునిపై మక్కువతో సూక్ష్మ కళతో బియ్యపు గింజలపై శ్రీరామ, శ్రీరామ నామాలను లిఖించి పాల్వాయి రమేష్ దంపతుల ద్వారా అందజేశారు. విష్ణు వందన 2016 నుండి 7 లక్షల పైచిలుకు బియ్యపు గింజలపై శ్రీరామ నామాలు లిఖించి భద్రాద్రి రామయ్య కళ్యాణోత్సవం తో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలోని అనేక దేవాలయాలలో శ్రీరామ కళ్యాణ వేడుకలకు బియ్యపు గింజలను బహూకరించారు. తాజాగా నేరేడుచర్ల పట్టణంలో జరుగుతున్న శ్రీ కోదండ రామాలయ దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవాలలో జరిగే శాంతి కళ్యాణానికి తనవంతుగా భక్తిశ్రద్ధలను చాటేందుకు శ్రీరామ నామ లిఖిత బియ్యపు గింజలను అందజేశారు.

## మేడే దినోత్సవాన్ని జయప్రదం చేయాలి : సిపిఐ




నేరేడుచర్ల (జనంసాక్షి):
నేరేడుచర్ల,పాలక వీడు మండలాల్లోని అన్ని గ్రామాలలో సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే మేడే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. శుక్రవారం ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో ప్రజాసంఘాల నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రపంచ కార్మిక దినోత్సవమైన 138వ మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, 29 కార్మిక చట్టాల పునరుద్ధరణకై రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని,దేశ రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు కార్మికులు ఐక్యం కావాలన్నారు. కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేశారన్నారు. సమావేశంలో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి,మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం,మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను వేగవంతం చేయాలి



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం సూచించారు. భద్రాచలం పర్యటన తిరుగు ప్రయాణంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావుతో కలసి అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యా శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బుర్ర వెంకటేశం మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలు నేపథ్యంలో ఎన్నికల కమిషన్ విద్యాశాఖ ద్వారా జరిగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు మినహాయింపు ఇచ్చిందని, జిల్లాలో జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన 536 పాఠశాలల్లో 59 పాఠశాలల్లో పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన 337 పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని వివరించారు.

## ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందించిన దొంగరి గోపీ క్రిష్ణ

పెన్ పహాడ్ ఏప్రిల్ 19 (జనంసాక్షి) :
మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు దొంగరి గోపికృష్ణ గ్రామానికి చెందిన కొన్ని అరవిందు వరలక్ష్మి ల కుమార్తె పూజిత వివాహం జరుగుతుండగా ఆడపడుచు వివాహానికి శుక్రవారం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ సందర్భంగా దొంగరి గోపికృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఏ ఆడపడుచు వివాహం జరిగిన అదేవిధంగా ఏ కుటుంబంలో ఆపద కలిగిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తానని మాట ఇచ్చిన మేరకు ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు ఆర్థిక సహాయాన్ని అందుకున్న కుటుంబం దొంగరి గోపికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా గ్రామానికి చెందిన పలువురు గోపికృష్ణను అభినందించారు.



# విద్యాశాఖకు మంత్రి లేకపోవడంతో పర్యవేక్షణ కరువు : ఏఐఎస్ఎఫ్

నేరేడుచర్ల (జనంసాక్షి) :
రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల విద్యా వ్యవస్థ పై పర్యవేక్షణ కరువైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్మరాజు వెంకట్ విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పలు శాఖ లతో పాటు విద్యాశాఖను సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద ఉంచుకోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా విద్య వ్యవస్థ పై సమీక్షలు లేకుండా అయిందన్నారు. రాష్ట్రంలో ఎన్నో రెసిడెన్షియల్ కాలేజీలు, స్కూళ్లలో కలుషిత ఆహారం, ఆత్మహత్యలతో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. విద్యాశాఖకు మంత్రిని ఏర్పాటు చేసి రాబోయే విద్యా సంవత్సరం నుంచి వ్యవస్థ పై సమీక్ష నిర్వహించి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు చేయాలని, కార్పొరేట్ విద్యా సంస్థలకు అడ్డుకట్టలు వేస్తూ పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రెడ్డిపల్లి వినయ్,దాచేపల్లి నరేష్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా ప్రారంభమైన కోదండ రామాలయ ప్రతిష్టాపన మహోత్సవాలు

### గణపతి పూజ, అగ్నిమంధనం,యాగశాల ప్రవేశం

### సాంప్రదాయబద్ధంగా దేవతామూర్తుల జలాధివాసం

నేరేడుచర్ల (జనంసాక్షి):
పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో మూడు రోజులపాటు జరిగే ప్రతిష్టాపన మహోత్సవాలలో భాగంగా తొలి రోజు శుక్రవారం అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు ఉప్పల ఫణీంద్ర శర్మ, పట్టణ పురోహితులు నెమ్మాని వెంకటరమణమూర్తి ల బృందం ఆధ్వర్యంలో గణపతి పూజ పుణ్యాహవాచనం, ఋత్విక్ వరణం,దీక్షాధారణ, పంచగవ్య ప్రాసన, గోపూజ నవగ్రహ ఆవాహన,యాగశాల ప్రవేశం, బ్రహ్మ కలశ స్థాపన, నీరాజన మంత్రపుష్పములు తదితర పూజా కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ప్రత్యేక పనిముట్ల ద్వారా అగ్నిమంధనం చేసి యాగశాల ప్రవేశం చేశారు.తీర్థ ప్రసాదాల పంపిణీ అనంతరం సాయంత్రం సమయంలో మేళ తాళాల నడుమ సాంప్రదాయ బద్ధంగా దేవతా మూర్తుల విగ్రహాలకు జలాధివాసం క్రతువు పూర్తి చేశారు.పలువురు దంపతులు సాంప్రదాయ దుస్తులు ధరించి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.హాజరైన భక్తులందరికీ అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ప్రతిష్టాపన కార్యక్రమాలను



ఎప్పటికప్పుడు భక్తులు, పట్టణ ప్రజలు వీక్షించేలా సిటీ కేబుల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు.ప్రతిష్టాపన మహోత్సవాల సందర్భంగా ఆలయం వద్ద ఆలయ కమిటీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడంతో భక్తులు ప్రశాంత వాతావరణంలో తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు.





## దాన ధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోతురాజు ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్ఠ..

మణుగూరు, ఏప్రిల్ 19 (జనంసాక్షి): దాన ధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మణుగూరు మండలం కట్టు మల్లారం గ్రామంలో చైర్మన్ గంట రాధా ముత్యాలమ్మ పోతురాజు విగ్ర ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాల నడుమ విగ్రహ ప్రతిష్ఠాపన వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా ఆర్థికంగా సహాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన గ్రామ పెద్దలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..





సంస్థాన్ నారాయణపురం.ఏప్రిల్ 19.(జనం సాక్షి): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ శ్రీ సంకరమద్ది అశోక్ రెడ్డి గారి పదవి విరమణ కార్యక్రమంలోలి పాల్గొని వారు చేసినటువంటి సేవలను కొనియాడి శాలువాతో సత్కరించన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, జిల్లా ఉప అధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ,నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి, అందే యాదయ్య, నారాయణపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల మన ఊరు మనబడి కమిటీ మాజీ నెంబర్ ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు, ఉపాధ్యాయులు కొత్త కోటేష్ గారు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపుకై ఇంటింటి ప్రచారం



రామన్నపేట, ఏప్రిల్ 19 (జనంసాక్షి) బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపును కోరుతూ ఆ పార్టీ సీనియర్ నాయకులు కూనూరు సుధాకర్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని 36 వ బూత్ లో శు క్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేంద్రంలో మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే మూడవసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారని, దేశం మరింత అభివృద్ధి చెందుతుందని సింగిల్ విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్కూరి బిక్షపతి, కొమ్ము యాదయ్య, సింగం లింగయ్య, సుర్వి హరిబాబు, చిన్నపాక స్వామి, కట్కూరి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడి వార్షికోత్సవ వేడుకలు



రామన్నపేట, ఏప్రిల్ 19 (జనంసాక్షి) మండల కేంద్రంలోని జనంపెల్లి గ్రామంలో అంగన్వాడి 1, 2 కేంద్రాలలో వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాల్యంలో చిన్నారులకు అందించాల్సిన పౌష్టికాహారం గురించి అంగన్వాడి టీచర్ జి. లక్ష్మి వివరించారు. అలాగే విద్యార్థులకు ప్రీస్కూల్, అస్సైన్మెంట్ అంశాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని, అంగన్వాడి కేంద్రాలు మానసికంగా, శారీరకంగా ఎదగడానికి పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు. అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు సందీప్, వసంత ఆయాలు సత్తమ్మ, స్వప్న మరియు గర్భవతులు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన ఆవిష్కరణ పై దృష్టి సాదించాలి

### డాక్టర్ ఎన్ శ్రీనివాస్ (అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్)




దేవరకొండ జనంసాక్షి : దేవరకొండ పట్టణంలోని ఎం.కే.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర విభాగం అండ్ ఎంటర్ ప్రీనియర్ షిప్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో "ఎంటర్ ప్రీమియర్ షిప్ డెవలప్మెంట్ "అనే అంశం మీద డాక్టర్ ఎన్ శ్రీనివాస్ (అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్) ప్రభుత్వ డిగ్రీ కళాశాల వనపర్తి 'అతిథి ఉపన్యాసం ' ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ .రమావత్ రవి అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలన్నారు. అనంతరం ముఖ్యఅతిథి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలో వ్యాపార అవకాశాలు పెంపొందించుటకు విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలలో , వ్యాపార సంస్థలని స్థాపించుటకు అవసరమైన నైపుణ్యాలను , పెంపొందించు కోవాలన్నారు . ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ . సిహెచ్ రామరాజు , వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎస్ శారదా దేవి , అధ్యాపకులు ఎన్ బాల, అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ లింగమయ్య తదితర అధ్యాపక , అధ్యాపకేతర బృందంతో పాటు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.




## మహబూబాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థినిగా పాల్వంచ దుర్గ

మణుగూరు, ఏప్రిల్ 19 (జనంసాక్షి): మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల స్వతంత్ర అభ్యర్థిని గా మణుగూరు మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ శుక్రవారం మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడుతూ ఆదివాసి బిడ్డనైన తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. తద్వారా ఏజెన్సీ లో నెలకొన్న అన్ని సమస్యలపై లోక్ సభలో పోరాటం చేస్తానని ఆమె పేర్కొన్నారు. అభివృద్ధి కి నా శాయశక్తుల కృషి చేస్తానని ఒక్క అవకాశం కల్పించండి. మీ అందరి ఆశీస్సులు ఇవ్వాలని కోరుతున్నాను.

## తుమ్మల యుగంధర్ ఆదేశాలతో పారిశుద్ధ్యం కార్యక్రమం.. గంట వ్యవధిలోనే డ్రైనేజీ క్లీనింగ్..

ఖమ్మంటౌన్,ఏప్రిల్19 (జనంసాక్షి) తమ ప్రాంతంలో మున్సిపాలిటీ సిబ్బంది పారిశుద్ధ్యం నిర్వహించడం లేదంటూ తుమ్మల యుగంధర్ కు విజ్ఞప్తి చేయడంతో స్వయంగా తానే పర్యటించి పరిశీలించిన డాక్టర్ తుమ్మల యుగంధర్ కార్పొరేషన్ సిబ్బందికి షాక్ ఇచ్చారు..ఖమ్మం కార్పొరేషన్ 41వ డివిజన్ ప్రాంతంలో గత కొద్దిరోజుల నుండి పారిశుద్ధ్యం కార్యక్రమాలు నిర్వహించకపోవడంపై స్థానిక ప్రజలు తన దృష్టికి తేవడంతో ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ కి స్వయంగా డివిజన్ లో పర్యటించి వీడియోలు, ఫోటోలు తీసి కార్పొరేషన్ పనితీరు ఇదేనా అని ప్రశ్నించారు.. తక్షణమే సైడ్ డ్రైనేజీలో పేరుకొని ఉన్న చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. తుమ్మల యుగంధర్ ఆదేశాల మేరకు ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ చర్యలతో కేవలం గంట వ్యవధిలోనే కార్పొరేషన్ సిబ్బంది 41 డివిజన్ పరిధిలో డ్రైనేజీని శుభ్రం చేశారు. తాము సమాచారం ఇవ్వగానే స్పందించి తమ ప్రాంతంలో పరిశీలించి, సమస్య పరిష్కారకై కృషి చేసిన డాక్టర్ యుగేందర్ గారికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## జన జాతరకు కాంగ్రెస్ నాయకులు

ఆళ్లపల్లి ఏప్రిల్ 19 (జనం సాక్షి) మహబూబాబాద్ లో జన జాతర కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాయం వీరాభిమాని కోనేటి వీరభద్రాచారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి రమేష్, కార్యకర్తలు బూర్గ రవి ,తాళ్లపల్లి కృష్ణబాబు, తాళ్లపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

రామన్నపేట, ఏప్రిల్ 19 (జనంసాక్షి) మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన వంగాల రాజు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మృతుని స్వగృహానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి,50000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి గంగుల రాజిరెడ్డి,, మండడి రవీందర్ రెడ్డి జెడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్ ఎంపిటిసి రేహాన్ జనంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలమల లింగారెడ్డి. మాజీ సర్పంచ్ సంగిశెట్టి సుదర్శన్, వంగాల గోపాల్, బండ దామోదర్ రెడ్డి, పబ్బు వెంకటేష్,, పల్లపు రాములు, రేఖ సైదులు, అక్కనపెల్లి నాగేష్, బండ అంజిరెడ్డి, ఎమ్ ఎన్ రెడ్డి, చలమల శ్రీనివాస్ రెడ్డి, తంగడపల్లి బాబు, గట్టు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండలో రెండో రోజు 4 నామినేషన్లు

## భువనగిరిలో రెండో రోజు 5 నామినేషన్



నల్గొండ బ్యూరో, ఏప్రిల్19,(జనం సాక్షి)
లోకసభ ఎన్నికల నామినేషన్లలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం నల్గొండ పార్లమెంటు నియోజకవర్గానికి
4 నామినేషన్లు దాఖలయ్యాయి.స్వతంత్ర అభ్యర్థిగా బండారు నాగరాజు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయగా,ధర్మ సమాజ్ పార్టీ తరఫున తలారి రాంబాబు ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు.మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) పార్టీ తరఫున వసుకుల మట్టయ్య ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేయగా,కిన్నెర యాదయ్య, స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు.రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందనకు వీరు నామినేషన్ పత్రాలను సమర్పించారు.అదేవిధంగా భువనగిరి లోక్సభ ఎన్నికల ప్రక్రియ హాలో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఐదు నామినేషన్లు దాఖలు అయ్యాయని భువనగిరి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ హనుమంతు కే. జండగే తెలిపారు. సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు, బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు, సోషలిస్ట్ పార్టీ(ఇండియా) అభ్యర్థి రచ్చ సుభద్రారెడ్డి ఒక సెట్టు నామినేషన్ వేశారు, స్వతంత్ర అభ్యర్థిగా మెగావత్ చందు నాయక్ ఒక సెట్టు నామినేషన్ వేశారు, స్వతంత్ర అభ్యర్థిగా రేఖల సైదులు సెట్ నామినేషన్ దాఖలు చేశారు.



## మొక్కజొన్న చేను దగ్ధం

గుండాల, ఏప్రిల్ 19 (జనం సాక్షి)బీగుండాల మండలంలోని పోతిరెడ్డిగూడెంలో ఆరుగాలం కష్టపడి శ్రమించి చేతికందిన మొక్కజొన్న చేను సుమారు 25 ఎకరాలు ప్రమాదవశాత్తు ఎరగడి పడి అగ్నికి ఆహుతి అయ్యి సుమారు 6 లక్షల పంట నష్టం వాటిల్లినట్టు రైతులు వాపోయారు. శుక్రవారం మధ్యాహ్నం ఎండ సమయంలో ఏర గడి పడి దగ్ధమయ్యాయి పోతిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఊకే చిన్న పగడయ్య. జోగా సారయ్య. యోగా రవీందర్. పెండేకట్ల పెంటయ్య. ఓకే నరసయ్య పూణే మోహన్ రావు. ఈ సంపాపమ్మ. చైన్లు అగ్నికి దగ్ధమయ్యాయి ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ శాఖ తక్షణమే స్పందించి సర్వే నిర్వహించి పంట నష్టం అందించాలని రైతుల కోరుతున్నారు. ప్రమాదవశాత్తు నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని జడ్పిటిసి వాగబోయిన రామక్క ,ఎంపీపీ ముక్తి సత్యం ,మాజీ సర్పంచ్ కోరం సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,





## నూతన దంపతులను ఆశీర్వదించిన నేతలు

కారేపల్లి, ఏప్రిల్ 19(జనంసాక్షి) : కారేపల్లి మండలం ఎర్రబోడులో సీపీఎం శాఖ కార్యదర్శి కుర్సం శ్రీను కుమారుడు కుర్సం అనిల్-భవానిల వివాహం శుక్రవారం జరిగింది. ఈ వివాహానికి వివిధ పార్టీల నాయకులు ప్రముఖులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో సీపీఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, పండగ కొండయ్య, కరపటి సీతారాములు, మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కడియాల సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు అడపా పుల్లారావు, కడియాల రాజు, నర్సింగ్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి భాగ్యనగర్‌తండాలో గ్రామదేవతల ప్రతిష్టామహోత్సవం

కారేపల్లి, ఏప్రిల్ 19(జనంసాక్షి) : కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాలో గ్రామదేవతల ప్రతిష్టామహోత్సవాలను శనివారం నుంచి నాల్గు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. 20వ తేదిన గ్రామతోరణం, విఘ్నేశ్వర పూజ, శాంతి హెూమాలు, నూతన విగ్రహాలకు అభిషేకాలు, 21వ తేదిన విగ్రహాల ఊరేగింపు, కుంకుమ పూజలు, గ్రామ అష్టదిగ్భధం, 22న యంత్ర, మూర్తి ప్రతిష్టల సందర్భంగా గ్రామదిగ్భంధనతో గ్రామానికి రాకపోకల నిషేధిస్తూ గ్రామస్తుల కాపాల, బలిహరణ, మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహన కమిటి తెలిపింది. 23న నూతనంగా ప్రతిష్టించిన గ్రామదేవతలైన బోడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు లకు బోనాల సమర్పణతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా ఐదు రోజుల పాటు మధ్యపానం, మాంసహారం గ్రామంలో నిషేదిస్తున్నట్లు కమిటీ తెలిపింది.




## వ్యయ పరిశీలన పకడ్బందీగా చేపట్టాలి

### సరిహద్దుల్లో నిరంతర తనిఖీలు చేపట్టాలి-వ్యయ లెక్కలు పకడ్బందీగా ఉండాలి

### -భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సాయన్ దేబర్మ

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వ్యయ పరిశీలన పకడ్బందీగా చేపట్టాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులుసాయన్ దెబర్మ సూచించారు. సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని తుంగతుర్తి, నకిరకల్ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని విధులు నిర్వహిస్తున్న ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి,విఎస్టి, వివిటి, జిఎస్టి, సహాయ వ్యయ పరిశీలకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లాలో కలెక్టర్ ఎస్.వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికలలో అకౌంటింగ్ విధానం, సీజర్, జీఎస్టీ, ఎక్సైజ్ కేసులు ఎక్కువగా నమోదు చేయాలని సూచించారు.సరిహద్దు చెక్ పోస్ట్ లలో నియమించిన బృందాలు నిరంతరం నిఘా ఉంచి ప్రతి వాహనం చెక్ చేయాలని సూచించారు.పెయిడ్ ఐటమ్స్ కి రేట్ కార్డు ప్రకారం ఖర్చు వ్యయాన్ని అభ్యర్థి ఖాతాలో జమ చేయాలని, అలాగే ప్రకటనలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని లేని యెడల ఖర్చు వ్యయాన్ని జమ చేయాలని సూచించారు.తదుపరి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలో ఆరు మండలాలో గల 213 పోలింగ్ కేంద్రాలలో 2,59,096 మంది ఓటర్లు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్నాయని అన్నారు.అదే విధంగా సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలో గల ఆరు మండలాలో 31 సమస్యాత్మక ప్రాంతాలలో 39 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో సర్వీస్ ఓటర్లు 139, ఎన్ఆర్ఐ ఓటర్లు 8, దివ్యాంగుల ఓటర్లు 3797 మంది ఉన్నారని వివరించారు.తుంగతుర్తి నియోజకవర్గంలో నియమించిన బృందాలు తనిఖీలు చేపట్టి నగదు, బంగారం, ఇతర వస్తువులు సీజ్ చేస్తున్నట్లు వివరించారు.తదుపరి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ తుంగతుర్తి పరిధిలో మూడు చెక్ పోస్ట్ లు ఉన్నాయని,22 రూట్స్ గా విభజించి గట్టి నిఘా పెంచామని, ఇప్పటి వరకు 25 లక్షల రూపాయలు,అలాగే 31 లక్ష రూపాయల విలువ గల లిక్కర్ 663 లీటర్లు సీజ్ చేయటం జరిగిందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలలో గట్టి నిఘా పెంచామని, రెండు కేంద్ర బలగాలు నిరంతరం తనిఖీలు చేస్తున్నారని తెలిపారు. నకిరేకల్ ఏఆర్ఓ పూర్ణచందర్ రావు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లోని నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో అన్ని బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని అన్నారు.సమస్యాత్మక ప్రాంతాలపై గట్టి నిఘా ఉంచామని, ఎన్నికల సిబ్బందికి, అధికారులకు ఫారం 12 డి అందజేశామని తెలిపారు.తదుపరి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్, డిజిటల్ బ్యాంకింగ్ ట్రాన్సక్షన్స్ సెంటర్, ఎలక్షన్ ఇంటిగ్రెటెడ్ కంట్రోల్ రూమ్ లను జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్.ప్రియాంక, బిఎస్.లత, ట్రైనీ ఐపిఎస్ రాజేష్ మీనా,ఏఎస్పీ నాగేశ్వరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ, ఎంసీసీ నోడల్ ఆపిసర్ సతీష్ కుమార్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ నోడల్ ఆపిసర్ పద్మ,తహసీల్దార్ లు,బ్యాంక్ అధికారులు, పోస్టల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ విధానాలతో ఉపాధీ హామీ నిర్వీర్యం

## ఉపాధీ పనులను పరిశీలించిన వ్యకాస బృందం



కారేపల్లి, ఏప్రిల్ 19(జనంసాక్షి) : వామపక్షాల వత్తిడితో యూపీఏ ప్రభుత్వం తీసుకవచ్చి ఉపాధీ హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం కారేపల్లి మండలంలోని అప్పాయిగూడెం, గొల్లగూడెం, ఎర్రబోడు, మాణిక్యారం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధీ పనులను వ్యకాస బృంధం పరిశీలించింది. ఈసందర్భంగా కూలీలను ఉద్దేశించి కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ బడ్జెట్‌లో ఉపాధీ పనులకు కేటాయింపులు నామమాత్రం చేస్తున్నారన్నారు. ఈజీఎస్ రోజు వేతనం రూ.300 పెంచినట్లు ప్రభుత్వం చెప్పుతున్న క్షేత్రస్థాయిలో పనులు నిర్వహిస్తున్న కూలీలకు రోజు వారి కూలీ రూ.వందలోపు పడుతుందన్నారు. ఉపాధీ చట్టంలో సూచించిన విధంగా వేతనాలు చెల్లింపు, పనుల వద్ద సౌకర్యాల కల్పన, పని ప్రదేశానికి రవాణా సౌకర్యం ఏర్పాటు, పని ముట్ల ప్రభుత్వం అందించటం జరుగటం లేదన్నారు. ప్రతి ఒక్కరికి 200 రోజుల పని దినాలు, రోజు వారి వేతనం రూ.600 చేయాలని, డిమాండ్ చేశారు. పేదల చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న బీజేపీకి ఎన్నికలలో తగిన బుద్ది చెప్పాలని కూలీలను కోరారు. ఈకార్యక్రమంలో సంఘ నాయకులు పండగ కొండయ్య, భూక్య రమేష్, కరపటి అరుణ, దాసరి మల్లయ్య, సైదులు, వెంకన్న, కిషన్, మల్లమ్మ, సుజాత, కళమ్మ, కృష్ణవేణి, శేఖర్, ఉపేందర్‌రావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ లోపాలను సవరించాలి



భద్రత సంస్థ, జిఎంఆర్ సంస్థ, ఎన్ హెచ్ 65 కలిగిన సీఐ, ఎస్ఐ లతో రోడ్డు భద్రత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే సుమారు 80 కిలోమీటర్లు విస్తరించి ఉందని, ఈ మార్గం వాణిజ్య రవాణా పరంగా, ఇతర రాష్ట్రాలు కలుపుతూ, పండుగల సమయంలో హైదరాబాద్-విజయవాడ ప్రయాణాలు, దురాజుపల్లి జాతర, గ్రామాల్లో వ్యవసాయ పనులు ఇలా నిత్యం రద్దీగా ఉంటుందని అన్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి చాలా మంది మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఈ మార్గంలో లోపాలను గుర్తించడం జరిగిందని అన్నారు. ఇంజనీరింగ్ లోపాలు ఉన్నాయని, ఎక్కడపడితే అక్కడ రోడ్డు మధ్యలో మార్గాలు తెరిచారనీ, గ్రామాల నుండి వచ్చే లింక్ రోడ్లు చాలా ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. సర్వీస్ రోడ్లు పూర్తవ్వలేదని, గ్రామాల వద్ద సూచిక బోర్డ్స్ పై అవగహన లోపం ఉందన్నారు. చాలా జంక్షన్ ల వద్ద ఫ్లై ఓవర్స్ అవసరం ఉందని, పాసెజ్ లు హైట్ కూడా తక్కువ ఉండటం వల్ల పెద్ద వాహనాలు వెళ్ళడం లేదన్నారు. హైవేకు ఎక్కే వద్ద గ్రామీణ రోడ్లు సరైన లెవల్ లేవని, అవసరమైన చోట సైన్ బోర్డ్ ఏర్పాటు తక్కువగా, సెంట్రల్ లైటింగ్ కూడా తక్కువగా ఉందని తెలిపారు. ఇలాంటి లోపాలు ఉన్నాయని వీటిని ఎన్ హెచ్ఏఐ, జిఎంఆర్ అధికారులు సమన్వయంతో పని చేసి లోపాలను త్వరగా సవరించడానికి కృషి చేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణలో అందరం సమన్వయంతో పని చేసి లోపాలను సవరించి రోడ్డు నియమ నిబంధనలపై ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించాలని కోరారు. సరికొత్త ప్రణాళికతో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని, మరణాలు సంభవించకుండా చూడటం ప్రాథమిక బాధ్యత, విధి అని ఆదేశించారు. ప్రజలు, వాహనదారులు పాసేజ్ లను, అండర్ పాస్ లను సక్రమంగా వినియోగించుకోవాలని, ఎక్కడపడితే అక్కడ వాహనాలు రోడ్లు దాటించవద్దని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపవద్దని కోరారు. ఎన్ హెచ్ఏఐ, జిఎంఆర్ అధికారులు మాట్లాడుతూ జాతీయ రహదారి 65పై ఇప్పటికే చాలా జంక్షన్లు, బ్లాక్ స్పాట్స్ వద్ద ఇంజనీరింగ్ లోపాలను సవరిస్తున్నామని, పాసెజ్ లు, సర్వీస్ రోడ్లు, ఫ్లై ఓవర్ల నిర్మాణం కోసం చర్యలు తీసుకున్నామని అన్నారు. త్వరలో అన్ని లోపాలను సవరిస్తామని, సెంట్రల్ లైటింగ్ పెంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వరరావు, ట్రైనీ ఐపిఎస్ రాజేష్ మీనా, జాతీయ రహదారి 65 టెక్నికల్ మేనేజర్ రాధేశ్యాం షైని, ఎన్ హెచ్ఏఐ జనరల్ మేనేజర్ శ్రీకాంత్, జిఎంఆర్ అధికారులు మాల్యాద్రి నాయుడు, నాగకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీరరాఘవులు, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి, సీఐలు రాజశేఖర్, రామకృష్ణారెడ్డి, రజిత రెడ్డి, రాము, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి, ముగ్గురు ఎంపీటీసీలు కాంగ్రెస్ తీర్థం

## కాంగ్రెస్ ఫుల్ ఓవర్ లోడ్

**ముందు ఉన్న చెవుల కంటే వెనుక వచ్చిన కొమ్ములకు బలం ఎక్కువన**

**మునుగోడు ఎమ్మెల్యే రెడ్డి సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తున్నారని బీసీ నేతలు ఆందోళన**

**మర్రిగూడ మండల కాంగ్రెస్ లో కోల్డ్ వారు షురూ**

**బిఆర్ఎస్ పార్టీలో జరిగిన వర్గ పోరు ఇక కాంగ్రెస్లో జరగనుందా!**

**బీసీ వర్సెస్ రెడ్డి మర్రిగూడ కాంగ్రెస్ రాజకీయం :**



మర్రిగూడ, ఏప్రిల్ 19, జనం సాక్షి:

మర్రిగూడ టిఆర్ఎస్ పార్టీకి శుక్రవారం భారీ షాక్ తగిలింది, జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, తిరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణ, దామర భీమనపల్లి ఎంపీటీసీ విష్ణు, శివన్నగూడెం ఎంపిటిసి దాసరి మమత గోపాల్, ఎర్రగండ్లపల్లి మాజీ సర్పంచ్ మేడం శాంతమ్మ వెంకటయ్య, మరి కొంతమంది ప్రముఖులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు, ఈ చేరికలపై కాంగ్రెస్లో తీవ్ర భేదాభిప్రాయాలు ఉన్నట్లు తెలుస్తుంది, 10 సంవత్సరాలు టిఆర్ఎస్ లో కొనసాగిన జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎంతగానో ఇబ్బందులకు గురిచేసాడని ఎమ్మెల్యే దృష్టికి వచ్చినట్టు తెలుస్తుంది, ఎమ్మెల్యే తన సామాజిక వర్గం( రెడ్డి)వారికి అధిక ప్రాధాన్యిస్తున్నట్లు కార్యకర్తలు మనోవేదన చెందుతున్నట్లు తెలుస్తుంది, పార్టీలో ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేసిన నాయకులను కాదని ఈ చేరికలపై కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ నాయకులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది, ఇక బీసీ నాయకులను రాజకీయంగా ఎదగనివ్వరని వాళ్లు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది, మర్రిగూడ మండల కాంగ్రెస్లో పార్టీలో కోల్డ్ వార్ మొదలైనట్లు తెలుస్తుంది, బిఆర్ఎస్ పార్టీలో మొదలైన గ్రూపులు కాంగ్రెస్ పార్టీలో మొదలు కావడం ఖాయమని కాంగ్రెస్ కార్యకర్తలు అంటున్నారు, పార్టీ రెండుగా చీలడం ఖాయమని బీసీ వర్సెస్ రెడ్డిగా మర్రిగూడ మండల కాంగ్రెస్ రాజకీయం మొదలు కానున్నట్లు తెలుస్తుంది,

# ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోని ప్రవేట్ పాఠశాలలు

**విద్యార్థుల జీవితాలతో చెలగాటాలు**
**ప్రవేటు ప్రశ్న పత్రాలతో పరీక్షల నిర్వహణ**
**విద్యా హక్కు చట్టం ఉల్లంఘన...**
**అధికారుల పర్యవేక్షణ లోపం**



చింతపల్లి ఏప్రిల్ 19(జనం సాక్షి)

చింతపల్లి మండల కేంద్రంలోని నాగార్జున గ్రామర్ హైస్కూల్ యాజమాన్యం వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.. విద్యావ్యవస్థ నిబంధనల ప్రకారం ప్రవేటు పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు అనిమల్ ఎగ్జామినేషన్స్ ప్రభుత్వం జారీ చేసే ప్రశ్నాపత్రాల ద్వారానే విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలి...పరీక్షలు నిర్వహణకు ఆరు నెలల ముందే డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కు ఫీజు చెల్లిస్తే అట్టి ప్రవేటు పాఠశాలలకు ప్రభుత్వ ప్రశ్న పత్రాలను అందిస్తారు..ఇట్టి నిబంధనలకు విరుద్దంగా ప్రభుత్వం జారీ చేసే ప్రశ్న పత్రాలతో పరీక్షలు నిర్వహించకుండా పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసుకున్న ప్రశ్న పత్రాలతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన నాగార్జున గ్రామర్ హైస్కూల్ విద్యా వ్యవస్థ గుర్తింపు రద్దు చేయాలనీ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి...ఇట్టి విషయం పై మండల విద్యాధికారి గురువరావు వివరణ కోరగా..విద్యా హక్కు చట్టం నిబంధనలకు విరుద్దంగా నాగార్జున గ్రామర్ హై స్కూల్ యాజమాన్యం డిసిఈబి ఫీజ్ చెల్లించకుండా ప్రవేటు ప్రశ్న పత్రాలతో పరీక్షలు నిర్వహిస్తున్నారని దృష్టికి వచ్చినది, గురువారం రోజున పాఠశాలను తనిఖీ చేసి పూర్తి నివేదికను జిల్లా విద్యాధికారికి అందజేయడం జరిగింది అన్నారు.. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మాత్రమే తదుపరి పాఠశాలపై చర్యలు తీసుకుంటామన్నారు...




# అంతర్ రాష్ట్ర నేరస్తుడిని అరెస్టు చేసిన జిల్లా పోలీసులు

నల్గొండ, ఏప్రిల్ 19(జనంసాక్షి)

వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అలవాటుబడిన అంతర్రాష్ట్ర నేరస్తుడిని అరెస్ట్ చేసిన జిల్లా పోలీసులు ఇతని వద్ద నుంచి సుమారు 16 లక్షల 24 వేల విలువ గల 20 తులాల 3 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనము మిర్యాలగూడ-వన్ టౌన్ పరిదిలో గల శ్రీ మౌర చంద్ర శేఖర్, తండ్రి: అయోధ్యా తాము ఊరికి వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో 50 వేల రూపాయలు దొంగలించినారు అని ఇచ్చిన పిర్యాదుకు గాను జరిపిన నేర పరిశోదనలో భాగముగా జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా పెట్టి ఉదయం అందాజ 07.30 గం లకు, ఎం. రవి కుమార్, ఎస్ ఐ ఈదులగుడ చౌరస్తా వద్ద వాహన తనిఖీ చేస్తుండగా, నేరస్తుడు అనుమానాస్పదముగా కనిపించదముతో అతనిని పిలిచి విచారించగా, అతను శ్రీ మౌర చంద్ర శేఖర్ ఇంట్లో తాను చేసిన దొంగతనముతో పాటు ఈ క్రింది నేరాలను ఒప్పుకున్నాడు. పై నేరస్తుడు గతములో రెండు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలలో దొంగతనము చేసి, జైల్ జీవతము గడిపి యున్నాడు, చివరగా గుంటూరు సీసీఎస్ వారు అతను చేసిన దొంగతనాలకు గాను పట్టుబడి చేసి జైలుకు పంపగా, ఒక సంవత్సరము పాటు గుంటూరు జైల్ లో గడిపి %ఝుఅ%-2024 చివరి వారములో బయటకు వచ్చినాడు. మరలా తన అవసరాల నిమిత్తం దొంగతనాలు చేయుట మొదలు పెట్టగా ఈ రోజు పట్టుబడి చేసి అరెస్ట్ చేయడం జరిగింది. జిల్లాలో దొంగతనాల నియంత్రణ చర్యలపై ప్రత్యేక బృందాలు ఏర్పాటు పటిష్ఠ నిఘా జిల్లా ఎస్పి జిల్లాలో దొంగలను పట్టుకునటకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప ప్రత్యేక బృందాలను ఏర్పటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని, జిల్లా ప్రజలు కూడా ఈ విషయంలో జాగ్రత్తలు తెలిపారు. ప్రజలు వారి ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో,షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకావాలని ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలిక పై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సంబంధిత జైలు నుండి విడుదల అయిన నిందితుల పైన %జీ=మీ% (జైల్ రీలిజింగ్ మానిటరీ సిస్టమ్) ద్వారా ప్రతీ నేరస్తుని కదలికల పై నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరైన అనుమానిత వ్యక్తులు తమ పరిసరాలలో కనిపిస్తే డయల్ 100 గానీ సంబంధిత పోలీసు స్టేషన్ పిర్యాదు ఇవ్వగలరు అన్నారు. ఈ కేసును మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అధ్వర్యంలో ఇన్స్ పెక్టర్ జి. సుధాకర్, యస్.ఐ, ఎం. రవి కుమార్ ,ఫింగర్ ప్రింట్స్ ఏ ఎస్ ఐ -శివ, కానిస్టేబుళ్లు ఎస్. వెంకటేశ్వర్లు, ఎన్. శ్రీను, పి నాగరాజు, ఐటీ కోర్ మధు జిల్లా ఎస్పి అభినందించినారు.

# భువనగిరి కోట పై బిజెపి జెండా ఎగరవేస్తాం



చిట్యాల ఏప్రిల్ 19(జనం సాక్షి): భువనగిరి పార్లమెంట్ ఎన్నిక మేనేజ్మెంట్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ హాజరయ్యారు. భువనగిరి కోటపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని దేశంలో నరేంద్ర మోడీ భువనగిరిలో బిజెపి గెలుపును ప్రజలు నిర్ణయించాలని అన్నారు ప్రతి ఒక్క కార్యకర్త పోలింగ్ బూత్ లా వారీగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారి పాపారావు. బీజేపీ భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బందారు లింగస్వామి. పార్లమెంట్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్, లీగల్ డాక్యుమెంట్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు గుండాల నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించాలి

### సరిహద్దు పట్టణాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

### టీఎస్.యుటి.ఎఫ్ అధ్యక్షుడు జీవీ నాగమల్లేశ్వరరావు డిమాండ్..



మధిర ఆర్.సి ఫిబ్రవరి 19. (జనంసాక్షి)

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ లో నివాసం ఉండి ఓటర్ల జాబితాలో ఉన్న ఆంధ్రప్రదేశ్/తెలంగాణ లో పనిచేస్తున్న ఎన్నికల విధులు నిర్వహించ బోతున్న ఉద్యోగులు ఉపాధ్యాయ ులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, మధిర లాంటి సరిహద్దు పట్టణాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి ఎస్ యు టి ఎఫ్ ఖమ్మం జిల్లా జీవి నాగమల్లేశ్వరరావు , జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ రావిరాల లక్ష్మణరావు లు డిమాండ్ చేశారు.మధిర పట్టణంలో నివాసం ఉంటూ సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక మంది ఉద్యోగులు పని చేస్తూ ఉన్నారు. ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో వీరి ఓటు వినియోగం విషయంలో గందరగోళం నెలకొని ఉంది. కుటుంబ అవసరాల రీత్యా, స్థానికత రీత్యా అనేకమంది ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులు సరిహద్దు పట్టణ మైనందున మధిర లో నివసిస్తూ ఉన్నారు.మధిర పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్లోని గ్రామాలైన తునికిపాడు, శివాపురం, జొన్నలగడ్డ తదితర గ్రామాల స్థానికులైన ఉపాధ్యాయులు అనేకమంది తెలంగాణ రాష్ట్రంలోని మధిర మండలంలో ఉద్యోగులుగా పనిచేస్తూ ఉన్నారు. వీరి ఓటు విషయంలో కూడా ఇదే గందరగోళం నెలకొని ఉంది. ఇలాంటి పరిస్థితి ఎంతోకాలంగా ఉంది.గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులు నియోజకవర్గ కేంద్రంలోని రిటర్నింగ్ ఆఫీసర్ వద్దకు వెళ్లి వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. పనిచేసే మండలం లేదా ఊటకొండ మండలంలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఫామ్ 12బి. సమర్పించే అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్ర విభజన అనంతరం ఎన్నికల సమయాల్లో సరిహద్దు ప్రాంతాల్లోని అనేకమంది ఇలాంటి ఉద్యోగులు గతంలో తమ ఓటును వినియోగించుకోలేక పోయారని, అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తక్షణమే ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రకటన విడుదల చేసిన వారిలో టీఎస్ యుటిఎఫ్ మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు ఏ వినోద రావు, ఈ వీరయ్య, ఉపాధ్యక్షులు ఇబ్రహీం, కోశాధికారి బి.చెన్నయ్య కార్యదర్శులు జిబిఎంఎస్ రాణి, ఎం.కళావతి, వి.కొండలరావు, మల్ల రాజు, డి.భీమ శంకరరావు లు ఉన్నారు.

## ప్రజలు కు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించండి..

### - డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా.సైదులు





మధిర ఆర్ సి ఫిబ్రవరి 19 (జనంసాక్షి)

మధిర మండలం పరిధి లో శుక్రవారం దెందు కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా సైధులు దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు డా.పృథ్వి రాజ్ నాయక్ ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అందించబడుతన్న సేవలు గురించి వివరాలు అడిగి రికార్డు లు వెరిఫికేషన్ చేసి పి హెచ్.సి.స్టాఫ్ కూ పారా మెడికల్ సిబ్బంది కి పలు చూసినలు ఇచ్చి ప్రజలు కూ సంపూర్ణ ఆరోగ్య సేవలు అందు బాటులో ఉండి సేవలు అందించాలని వివరించారు. పీహెచ్సీ టార్గెట్ ను సకాలంలో పూర్తి చేయాలి అని తెలిపినారు.అదే విధంగా మదు పల్లి బస్తీ దావఖన ను కూడ సందర్శించి అక్కడ వున్నా వైద్య సిబ్బంది కొత్తగా వచ్చిన మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ వెంకట్ లక్ష్మి నీ, మిగతా పారా మెడికల్ సిబ్బంది నీ బస్తీ దావఖన సేవలు, బ్లడ్ శాంపిల్ టార్గెట్ గురించి మరియు రోజు వారి ఓపి సేవలు యెక్క కార్డులు తనిఖీ చేసి వారికి ఆరోగ్య సేవలు ఏ విధంగా అందించాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డా సైధులు తో పాటు ఎన్ హెచ్ ఎం జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి నీలోహనా మేడం,ఆరోగ్య శాఖ జిల్లా మాస్ మీడియా అధికారి కాసినాథ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో నల్గొండ పార్లమెంట్ ప్రభారీ చాడ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి సమక్షంలో భారీ చేరికలు

నల్గొండ, ఏప్రిల్ 19(జనంసాక్షి)

నల్లగొండ పట్టణం మర్రిగూడ కి చెందిన వారు మరియు తిప్పర్తి మండలం ఇండ్లూర్ బీఆర్ఎస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి నల్లబోతు రమేష్ నేతృత్వంలో మండలంలోని మామిడాల, సర్వారం, ఇండ్లూర్ గ్రామాల నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ చెందిన సుమారు 200 మంది నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో నల్లగొండ పార్లమెంట్ ప్రభారీ చాడ శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు నాగం వర్షత్ రెడ్డి సమక్షంలో జిల్లా బీజేపీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా చాడ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బిజెపి పార్టీలో చేరుతున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్రంలో మరొక సారి బిజెపి సర్కార్ రావడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖాతా ఈ దెబ్బతో మూసు కోబోతుంది.. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చినటువంటి దొంగ హామీలను నెరవేర్చడంలో విఫలమైంది ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు వారి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు.అనంతరం నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేయడానికి సమసిద్ధమై బీజేపీ పార్టీలోకి చేరుతున్నందుకు ప్రతి ఒక్కరికీ ధన్య వాదములు తెలియజేశారు. బీఆర్ఎస్ ను బొంద పెట్టారు.కాంగ్రెస్ ను కూడా బొంద పెడుతారు. రాష్ట్రంలో దొంగ హామీలతో అధికారంలోకి వచ్చారు ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు వేసి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూదేశ బాగుండాలంటే మూడవసారి కూడా నరేంద్ర మోడీ అధికారంలోకి రావాలని దేశ వ్యాప్తంగా చూస్తుంది. 400 సీట్లు రావడం ఖాయం అందులో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానాంపూడి సైది రెడ్డి కూడా ఉంటాడు. దేశ ప్రజలు మోడీ పై నమ్మకంతో ఉన్నారు.మోడీ నాయకత్వంలో పనిచేయడానికి నల్లగొండ నియోజకవర్గం నలుమూల నుండి బీజేపీ పార్టీలోకి భారీ ఎత్తుల చేరుతున్నారు.రెండు పార్టీలను ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు ఈసారి తగ్గిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో ఈ సారి కాషాయ జెండా ఎగుర వేస్తున్నామని అన్నారు.కాబట్టి ప్రతి



కార్యకర్త పూర్తి సమయం కేటాయించి బీజేపీ విజయంలో పాలుపంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి,పార్లమెంటు కన్వీనర్ బండారు ప్రసాద్, జిల్లా మీడియా కన్వీనర్ గడ్డం మహేష్ జిల్లా అధికార ప్రతినిధి బీపాంగి జగ్జీవన్, పెరిక ముని కుమార్, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి, తిప్పర్తి మండల అధ్యక్షుడు పల్లె ప్రకాష్ మాజీ మండల అధ్యక్షుడు గుండా వినయ్ మండల ప్రధాన కార్యదర్శి గంటగంపు మధు, బీపంగి చంటి, వినయ్, రామకృష్ణ అనుముల దేవి,యువ మోర్చ జిల్లా కార్యదర్శి శాంతి స్వరూప్, మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి బిఆర్ఎస్ రెండు ఒకటే:వేముల వీరేశం

కష్టపడే వ్యక్తులని తీసుకోవాలి కానీ జనాభా లెక్కలకోసం పార్టీలోకి వచ్చేవారు అవసరం లేదన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు ముడిపడి ఉన్నాయని అందుకే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి చామాల కిరణ్ కుమార్ రెడ్డి నీ గెలిపించుకుంటే వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు గెలిచే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో పలు గ్రామాలకు ఇంచార్జులని నియమించారు. ఇంచార్జు లు గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. 21వ తేదీ రోజు బువనగిరిలో జరిగే బహిరంగ సమకి సమాయత్తం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజక వర్గ ఎన్నికల ఇంఛార్జి వెంకట రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి పోకల దేవదాస్, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, కనకదుర్గ గుడి చైర్మన్ మారగొని ఆంజనేయులు గౌడ్,నాయకులు శేపురి యాదయ్య, కంచర్ల వెంకట్ రెడ్డి,నర్రా మోహన్ రెడ్డి, శిశుపాల్ రెడ్డి, ఎద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, ఎస్కే ఇబ్రహీం, భీష్మా రెడ్డి, అంతటి వెంకటేష్, బట్టు ఐలేశ్, జంపాల వెంకన్న, ఆవుల యాదయ్య, కోనేటి యాదగిరి,పిషాటి మాధవ రెడ్డి, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, కౌన్సిలర్స్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎండి జహంగీర్ నామినేషన్ కార్యక్రమంలో చిట్యాల సిపిఎం నాయకులు

చిట్యాల ఏప్రిల్ 19(జనం సాక్షి)

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి యం డి జహంగీర్ నామినేషన్ కార్యక్రమానికి చిట్యాల మండలం నుండి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను,మల్లం మహేష్, మండల పార్టీ నాయకులు శీలా రాజయ్య, కత్తుల లింగస్వామి, నెలికంటి నర్సింహా, మెట్టు నర్సింహా, పరమేష్, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మీనారాయణ, బూరుగు కృష్ణ వేణి,మేడి సుగుణమ్మ,యం డి జహంగీర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

